ప్రగతి పథంలో జిల్లా

పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సంక్షేమం, సత్వరాభివృద్ధి లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న ప్రాధాన్యతా పథకాలు జిల్లాలో విజయ వంతంగా అమలవు తున్నాయని.. ప్రజా ప్రతినిధులు, అధికా రులు, ప్రజల సమష్టి భాగ స్వామ్యంతో జిల్లా అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తోందని రాష్ట్ర పశు సంవర్ధక, డెయిరీ, మత్స్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లాస్థాయి 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా. సీదిరి అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ దళాలు నిర్వహించిన సంప్రదాయ సమ్మాన్ గార్డ్ ఆఫ్ ఆనర్, మార్చ్‌పాస్ట్ వందనాలను స్వీకరించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ ప్రసంగించారు. వైఎస్ఆర్ రైతు భరోసా, పీఎం కిసాన్ పథకాల ద్వారా ఈ సంవత్సరం జిల్లాలో 1.74 లక్షల మంది రైతులకు రూ. 131 కోట్ల సహాయాన్ని రైతుల ఖాతాలకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన 3,996 మంది రైతులకు రూ. 3.23 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందించినట్లు వెల్లడించారు. జగనన్న పాలవెల్లువ (అమూల్) కార్యక్రమం కింద జిల్లాలో 133 పాల శీతలీకరణ కేంద్రాలు, 171 పాల సేకరణ కేంద్రాలు నిర్మిస్తున్నామని.. తొలి దశలో 8 మండలాల్లోని 96 గ్రామాల్లో ఆటోమెటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ల ద్వారా పాల సేకరణ జరుగుతోందని వెల్లడించారు.

త్యాగధనుల పోరాట ఫలం స్వాతంత్ర్యం

విశాలాంధ్ర - అమలాపురం : దేశ స్వాతంత్ర్యం కోసం అవిశ్రాంతంగా పోరాడిన స్వాతంత్ర్య సమర యోధుల పోరాటాలు త్యాగాలు అచంచలమైన స్ఫూర్తిని స్మరించు కోవడానికి ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, జిల్లా ఇన్చార్జి మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జీఎంసి బాలయోగి స్టేడియంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లాస్థాయిలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా తొలుత మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా గౌరవ వందనాన్ని స్వీకరించారు. తదుపరి పేరెంట్ కమాండర్ విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీసు బలగాలు, ఎన్‌సిసి అభ్యర్థుల పేరేడ్ కవాతు గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. తదుపరి జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలలో సాధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి సందేశాన్ని మంత్రి వివరించారు. తదుపరి నిర్వహించిన 11 ప్రభుత్వ శాఖలు శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ సంస్థ శకటం ప్రథమ స్థానం లోనూ, డిఆర్‌డిఏ ద్వితీయ స్థానంలో నూ, ఉద్యాన శాఖ తృతీయ స్థానం లోనూ నిలిచాయి. విధి నిర్వహణలో ఉద్యోగులు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సుమారు 370 మందికి ప్రశంసా పత్రాలు మంత్రి, జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, శాసన మండలి సభ్యులు ఐవి రావు, బొమ్మి ఇజ్రాయిల్, శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో ముున్ముందుకు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం సిటీ : మంగళవారం 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ మాధవీ లత జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత జిల్లా ప్రజలకు, అధికారులకు,

అనధికారులకు, ప్రజా ప్రతినిధులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. దేశ భక్తి చాటేలా ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలన్నారు. మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు పోలీసులు గార్డ్ ఆఫ్ హానర్ అందచెయ్యగా, కలెక్టర్ గౌరవ వందనం స్వీకరించారు. తదుపరి జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్, డి ఆర్వో జి. నరసింహులు, ఇతర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ఆవరణలో : 77 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, జాతీయ నాయకుల స్ఫూర్తిని చిన్నపిల్లల్లో పెంపొందించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

విశాలాంధ్ర

గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మోదీ, జగన్‌ను సాగనంపాలి

విశాలాంధ్ర - అమలాపురం : కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రాన్ని కాపాడండి, దేశాన్ని రక్షించండి అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 17న విశాఖలో బస్సుయాత్ర ప్రారంభమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగ ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో పర్యటించి వచ్చే నెల 8వ తేదీన తిరుపతిలో భారీ బహిరంగ సభతో సీపీఐ బస్సు యాత్ర ముగుస్తుందన్నారు. సిపిఐ కోనసీమ జిల్లా సమితి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర ఈనెల 17న విశాఖలో ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్ ప్రారంభిస్తారని, సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే ముగింపు సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా హాజరవుతారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులైన అదాని, అంబానీలకు కారు చౌకగా కట్టబెట్టి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 32 మంది ఆత్మబలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, మైనారిటీలు, ప్రతిపక్షాలపై దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో నం.1 రద్దు పై రాష్ట్ర హైకోర్టు మొట్టికాయలు వేసినా తన పాలనలో మార్పు లేకపోవడం దుర్మార్గపు పాలనకు అద్దం పడుతుందన్నారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు పి రాము అధ్యక్షత వహించారు. పార్టీ నాయకులు దేవా రాజేంద్ర ప్రసాద్, శీలం వెంకటేష్, నిమ్మకాయల శ్రీనివాస్, కె. రామకృష్ణ, రవికుమార్, చెల్లిబోయిన శ్రీనివాస్, వెంకటేష్ సత్తి రాజు, జంపన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం

విశాలాంధ్ర - కాకినాడ : మంగళవారం కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఐ అండ్ పీఆర్ డిపార్ట్‌మెంట్ సహాయ పౌర సంబంధాల అధికారి (ఏపీఆర్వో) కొలుపూరి రవి, ఫొటోగ్రాఫర్ సీహెచ్ నరేష్ అవార్డులు అందుకున్నారు. రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖా మంత్రి, కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డా సీదిరి అప్పలరాజు, కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా నుంచి వారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

అవార్డు బాధ్యతను మరింత పెంచింది

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏలేశ్వరం ఏడు విఆర్ఓగా పనిచేస్తున్న అవసరాల కిషోర్‌కు ఉత్తమ సేవ పురస్కారం మంత్రి సిదిరి అప్పలరాజు, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పని చేసినాడు గుర్తింపుతో పాటు అవార్డులు వస్తాయన్నారు. ఈ అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగింది అన్నారు. ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆర్థోపెడిక్ వైద్యులు భవతేజ, నగర పంచాయతీ మేనేజర్ కే శ్రీనివాసరావు, అంబేద్కర్ నగర్ సచివాలయం టు ఎస్ ప్రవల్లికలకు ఉత్తమ సేవ ప్రశంస అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

విశాలాంధ్ర - మండపేట : విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు గాను తహశీల్దారు తంగెళ్ల రాజరాజేశ్వర రావును ప్రభుత్వం ఉత్తమ అధికారిగా గుర్తించింది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ ప్రభుత్వం అవార్డు ప్రదానోత్సవాలు నిర్వహించి ఏకంగా ఆయనకు రెండు అవార్డులు అందించింది. మండలంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించినందున మొదటి అవార్డు గుర్తింపు లభిస్తే రెండోది వరద సమయాల్లో బాధిత గ్రామాల ప్రజలకు ప్రత్యేక సేవలకు కృషి చేసినందుకు గాను మరో అవార్డు ఆయనను వరించడం విశేషం. మంగళవారం అమలాపురంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్ చార్జి మంత్రి జోగి రమేష్ చేతుల మీదుగా ఆయన ప్రశంసాపత్రాలు అందుకున్నారు. దీంతో మంత్రి రమేష్ తో పాటు కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ శ్రీధర్ బాబులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

రెవెన్యూ సిబ్బందికి అవార్డులు : తహశీల్దారు కార్యాలయంలో పని చేస్తున్న డిప్యూటీ తహశీల్దారు సుబ్బరాజు చేసిన ఉత్తమ సేవలకు గుర్తింపు తెచ్చిపెట్టింది. తహశీల్దారు రాజేశ్వరరావు వెన్నంటే ఉంటూ ఆయన సూచనల మేరకు మండలంలో విశేష సేవలు అందించినందుకు గుర్తింపుగా ఆయనకు అవార్డు లభించింది. మారేడుబాక వీఆర్వోగా పని చేస్తున్న వి. రామకృష్ణ, ఏడిద వీఆర్ఏ ఎం. ప్రభుదాస్‌లకు కూడా ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ఆలీకి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్రంలోనే ఉత్తమ ఆయుర్వేద హాస్పిటల్‌గా అచ్చంపేట ఆయుష్ ఆసుపత్రికి గుర్తింపు తీసుకురావ డంలో ఆయుర్వేద డాక్టర్ షహజద్ ఆలీ అందిస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇన్‌చార్జి మంత్రి సిదిరి అప్పలరాజు, కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్లా, జాయింట్ కలెక్టర్ ఇలకీయ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అవార్డును అందుకున్నారు.

అబ్బుర పరిచిన విద్యార్థుల సైనిక ర్యాలీ

విశాలాంధ్ర - సీతానగరం: విద్యార్థుల సైనిక ర్యాలీ అబ్బురపరచింది. మండలంలో చినకొండేపూడి గ్రామం లోని విజయ దుర్గా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళ వారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వినూత్నంగా సంబరాలు జరుపుకు న్నారు. దీనిలో భాగంగా స్వాతంత్ర వచ్చే నాటి పరిస్థితులు ప్రతిబింబించేలా నాటక ప్రదర్శన విద్యార్థులు నాటి వేషధారణలో నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ మీదుగా బాలురు సైనిక , బాలికలు భరతమాత వేషధారణలో అబ్బుర పరిచేలా సైనిక కవాతు చేస్తూ ర్యాలీ చేశారు. దీనిని ప్రజలు ఆసక్తితో తిలకిస్తూ విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లాల్ అహ్మద్ మహ్మద్‌కు విశిష్ట పురస్కారం

విశాలాంధ్ర-తాళ్లపూడి : తాళ్లపూడి మండల డిప్యూటీ తహసిల్దార్ లాల్ అహ్మద్ మహ్మద్ కు విశిష్ట పురస్కారం లభించింది. విశిష్ట ఉద్యోగి గా సేవలు అందించినందుకు తూర్పు గోదావరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొందారు. కలెక్టర్ మాధవీలత ఆధ్వర్యం లో ఆర్ట్స్ కాలేజ్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవవేడుకల్లో పురస్కారాన్ని అందుకున్న డిటీ. అహ్మద్ ను తహసీల్దార్ రాధిక, రీ సర్వే డి.టి భారతి, ఎయస్ఓ జోడాల వెంకట్, ఆర్.ఐ కిషోర్ జూనియర్ సహాయకులు దీపక్ కార్యాలయ సిబ్బంది, వి.ఆర్.వోల సంఘం అధ్యక్షుడు నాగేశ్వర రావు, వి.ఆర్.ఏ లు అభినందించారు.

17న చలో విజయవాడకు తరలిరండి

విశాలాంధ్ర - కాకినాడ : ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 17వ తేదీన విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు, మీటర్ రీడర్లు చలో విజయవాడ తరలిరావాలని, మన సత్తా ఈ ప్రభుత్వానికి తెలిసే విధంగా పోరాటానికి సిద్ధం కావాలని, పోరాటాల ద్వారానే మన సమస్యలు పరిష్కరించుకోగలమని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పిలుపునిస్తూ మంగళవారం పత్రిక ప్రకటన చేశారు. ఉద్యోగులకు కాంట్రాక్ట్ కార్మికులకు, తెలియజేయకుండా 9-8-2023 తేదీన రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో పవర్ జేఏసీ నాయకత్వం చేసిన విద్యుత్ వేతన ఒప్పందాన్ని ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ల స్ట్రగుల్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు కాంట్రాక్ట్ కార్మికులంతా ఒకే వేదికపై ఐక్యకార్యాచరణ ఉద్యమాలు చేపట్టి, న్యాయమైన వేతన ఒప్పందాన్ని సాధించడానికి, భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న అన్ని రకాల అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు, మీటర్ రీడర్లు, కార్మికులు అందరూ ఈనెల 17వ తేదీన విజయవాడలో జరుగనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ల స్ట్రగుల్ కమిటీ తరఫున, జిల్లా ఏఐటీయూసీ తరఫున పిలుపునిస్తున్నామని తోకల ప్రసాద్ తెలియజేశారు.

కార్పొరేషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వ హించారు. కార్పొరేషన్ కమిష నర్ సిహెచ్ నాగ నరసింహా రావు, వివిధ విభాగాధిపతులు తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ నాగ నరసింహారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన వివిధ విభాగాలకు చెందిన 45 మంది ఉద్యోగులకు కమిషనర్ నాగ నరసింహారావు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి సత్య కుమారి, కార్యదర్శి ఎం ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, వివిధ విభాగాల అధికారులు డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

కాకినాడలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో : 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వివిఎస్ఎస్ వి ప్రసాద్ వారిచే జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఇన్‌చార్జి, ఉప గ్రంథాలయ అధికారి కె .కిషోర్, సీనియర్ అసిస్టెంట్ ఎల్. వెంకటేశ్వరరావు, ఉద్యోగుల సంఘ అధ్యక్షులు తుమ్మలపల్లి జయకృష్ణ, కార్యాలయ సిబ్బంది,జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఎందరో మహానుభావులు త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం పుణ్యఫలమని, స్వాతంత్ర దినోత్సవానికి స్ఫూర్తిదాయ కంగా ముఖ్యమంత్రి జగన్ పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి కాకినాడ జిల్లా అధ్యక్షులు కన్నబాబు, రూరల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ తెలియజేశారు. కాకినాడ రూరల్ మండలం ఎమ్మెల్యే కార్యాల యంలో జండా వందన కార్యక్రమాన్ని వైకాపా కార్యకర్తలు అభిమానులు నాయకులు మధ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సుపరి పాలన అని తెలియజేశారు.

త్యాగధనుల కృషి ఫలితమే భారత స్వాతంత్ర్యం : కాకినాడ గాంధీనగర్ ఒంటిమామిడి జంక్షన్ అశ్విని హాస్పిటల్ వద్ద అలయన్స్ క్లబ్స్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై కిరణ్ కుమార్ అధ్యక్షతన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ అలై వసుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిరణ్ కుమార్ జాతీయ జెండా ఎగరవేసి జెండా వందనం చేశారు.

స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో ఆశ్రమ నిర్వాహకులు సుశీల ఆధ్వర్యంలో పెందుర్తి అచ్యుతరామారావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, తహసీల్దారు సత్యనారాయణ రాజు, ఎస్ఐ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవస్థలో డిజిటల్ విధానం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : గ్రామీణ స్థాయి పంచాయతీ వ్యవస్థ లో డిజిటల్ విధానంలో నగదు రహిత చెల్లింపు లకు శ్రీకారం చుట్టినట్టు రాష్ట్ర ఇంచార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమం, సమాచార, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సిహెచ్. శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ తెలిపారు. మంగళవారం జిల్లాలో గ్రామ పంచాయతీ లలో నగదు రహిత లావాదేవీల కార్యక్రమాన్ని కలెక్టర్ తో మంత్రి ప్రారంభించారు. పంచాయతీ కి చెల్లించ వలసిన పన్నులు, ఇతరత్రా చెల్లింపులను నగదు రహిత రూపంలో చెల్లించే వెసులు బాటు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కే. మాధవీలత, ఎల్ డి ఏం డి. ప్రసాద్, డిపివో జే ఎస్ సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాల బాలికలు వేసిన నృత్యాలు ఆహుతు లను ఆకట్టుకున్నాయి. తొలుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన పాఠశాలల బాలికలు " రైతే రాజు.. గల్లు గల్లు " పాటకు నృత్య రూపకం ఆకట్టుకుంది. అనంతరం వరుసగా ట్రిప్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు నుంచి.. స్వాతంత్ర్య పోరాట ఘటన నేపథ్యంలో "సునో సునో .. జలియన్ వాలా బాగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ ఘటన కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. శ్రీ గౌతమి విద్యా సంస్థ ఆధ్వర్యంలో "సంఘటన ఒక యజ్ఞం - భరతమాత పాదాలకు వందనం" దేశభక్తి గీతానికి నృత్యం చేశారు. గాయత్రి నృత్య నికేతన్ ఆధ్వర్యంలో " నమో నమో భారతాంభ " సాంప్రదాయ నృత్య సమ్మేళనం తో ప్రదర్శన చేశారు. శ్రీ ప్రకాష్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు " హర్ ఘర్ తీరంగా" గీతానికి నృత్య ప్రదర్శన చేశారు. ఫ్యూచర్ స్కూల్ విద్యార్థులు "వందే మాతరం - భారత దేశం సంప్రదాయానికి ప్రతీక" గీతానికి నృత్య ప్రదర్శన చేశారు. అక్షర శ్రీ స్కూల్ విద్యార్థులు " ఎత్తర జెండా ఎత్తర జెండా " గీతానికి నృత్యం చేశారు. అనంతరం ఆయా స్కూల్స్ విద్యా ర్థిని, విద్యార్థులతో జిల్లా ఇంఛార్జి మంత్రి చెల్లు బోయిన వేణుగోపాల కృష్ణ, జిల్లా కలెక్టర్ తదితరులు గ్రూప్ ఫోటోలు దిగి, పిల్లలని ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులకు పురస్కారాలు

విశాలాంధ్ర - కరప : కరప నక్క సూర్య నారాయణ మూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, జ్ఞాపికలను ఎంపీపీ శ్రీలక్ష్మి జడ్పిటిసి వై సుబ్బారావు చేతుల మీదుగా అందించినట్టు చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజింగ్ డైరెక్టర్ చింతా నారాయణమూర్తి తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రూ. 20వేలను ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థు లకు అందిస్తా మని నారాయణ మూర్తి పేర్కొన్నారు. తన తల్లి పేరున ఈ సంవత్సరం ప్రతిభా వంతులైన విద్యార్థులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందుకోసం ఒక లక్ష రూపాయలను బ్యాంక్ అకౌంట్లో జమ చేసినట్టు తెలిపారు.

చింత జ్యోతి, మద్దూరి సత్యలక్ష్మి, మాధవరపు ప్రసాద్ కే శ్రీనివాస్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE : : KAKINADA

I.P. No. 29 of 2023

Between:

Puppala Veera Venkata Satya Surendar ...Petitioner

and

1) **Rajamudili Vinod**, S/o. Suryanarayana, Valasapakala, Kakinada Rural (M).
2) **Madduri Veera Venkata Ramana**, S/o. M.V.V. Satyanarayana, Suryanarayanapuram, Kakinada.
3) **Kada Chantibabu**, S/o. Nagaraju, Kowada, Kakinada Rural (M).
4) **Bandaru Veera Venkata Satyanarayana** S/o. Veerraju, Patharlagadda, Karapa (M).
5) **Pilli Eswara Rao**, S/o. Arjunarao, Madhavapatnam, Samalkot (M).
6) **Mahipala Rameshbabu**, S/o. Satyanarayana, Srinagar, Kakinada.
7) **I.P. Srinivas**, S/o. Not Known, Ramanayyapeta, Kakinada Rural (M).
8) **Vakkapatta Durga Babu**, S/o. Suribabu, Ganganapalli, Kakinada Rural (M).
9) **Chintala Sri Durga Prasad**, S/o. Not Known, Ganganapalli, Kakinada Rural (M).
10) **P.B.V. Bala Subrahmanyam**, S/o. Venkataratnam, Indrapalem, Kakinada Rural (M).
11) **Padisetti Jayalakshmi**, W/o. Subrahmanyam, Opp. Gandhinagar Raithu Bazar, Kakinada.
12) **K. Manikanta**, S/o. Not Known, J.P. Nagar, Bangalore, Karnataka State.
13) **Saladi Venkata Naga Ganeswara Rao**, S/o. Veera Raghavulu, Temple Street, Kakinada.
14) **Vasireddi Srinivasa Rao**, S/o. Not Known, Rameswaram.
15) **Kauzu Avinash Koushal**, S/o. Not Known, Indrapalem, Kakinada Rural (M).
16) **Nagalla Sundara Manikyam**, S/o. Not Known, Ramanayyapeta, Kakinada.
17) **V. Lakshmi Narasimham**, S/o. Not Known, Chaganti Street, Kakinada.
18) **I.V.N. Sunil**, S/o. Bhavannarayana, Suryanarayanapuram, Kakinada.
19) **Barre Varadarajulu**, S/o. Not Known, Jawahar Street, Salipeta, Kakinada.
20) **Pasala Satyanarayana**, S/o. Veeraswamy, Gandhinagar, Kakinada.
21) **Sama Siva**, S/o. Not Known, Ramaraopeta, Kakinada.
22) **Oruganti Seetharamavathi**, W/o. Peddiraju, Gandhinagar, Kakinada.
23) **K. Ramakrishna Reddy**, S/o. Not Known, Ramagundam, Karimnagar District, Telangana State.

...Respondents

పై నెంబర్ Insolvency Petitionలో పిటీషనర్ ప్రతివాదులు / రెస్పాండెంట్లుపై Insolvency Petition దాఖలు చేసియున్నారు. **ది. 31-8-2023న ఉదయం గం. 10-30 నిలకు** సదరు IP విషయంపై ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నను శ్రీ కోర్టువారు ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తెలియపరచవలెను. లేని యెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు పైన తెలిపిన కేసును విచారించేయుదురని తెలియచేయడమైనది.

(కోర్టువారి ఆర్డరు ప్రకారం)

వాయిదా తేది: 31-08-2023

డి. సుబ్రహ్మణ్యం, అడ్వకేట్

కాకినాడ, ది. 15-08-2023 — సుభద్ర ఆర్కేడ్, భానుగుడి జంక్షన్ కాకినాడ. సెల్: 9849715132

ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ గుర్రెడ్డి

విశాలాంధ్ర -అనపర్తి: వైద్య రంగంలో ఉత్తమ సేవలందించిన అనపర్తి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించు కుని కలెక్టర్ డాక్టర్ కె మాధవి లత, మంత్రి శ్రీనివాస గోపాలకృష్ణ చేతుల మీదగా ఉత్తమ డాక్టర్ అవార్డు రామ గుర్రెడ్డి అందుకున్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర - కొవ్వూరు : కొవ్వూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ప్రధాన ఉపాధ్యాయ ురాలు ఆర్. పద్మశ్రీ , విద్యా కమిటీ చైర్మన్ కవిత, మున్సిపల్ కౌన్సిలర్ పాలూరి నీలిమ, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు లకంసాని బలరామ్ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జెండా ఎగురవేసిన అనంతరం చైర్మన్ విద్యా కమిటీ చైర్మన్ కవిత మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువులు పట్ల భక్తి భావంతో మెలగాలన్నారు. ఉత్తమ మార్కులతో పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు. కౌన్సిలర్ నీలిమ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు బలరామ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ జెండా పండుగన్నారు. పాఠశాల అభివృద్ధిలో ఐక్యతను పెంపొందించిన ప్రధానో పాధ్యాయురాలు పద్మశ్రీ ని అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినులకు ఆయన ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. ప్రధాన ఉపాధ్యాయులు ఆర్. పద్మశ్రీ స్వాతంత్ర దినోత్సవ ఆవశ్యకతను తెలియజేశారు.

గొల్లప్రోలులో భారీ జాతీయ జెండాతో ర్యాలీ

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు పట్టణంలోని వాసవి క్లబ్, శ్రీరామ్ విద్యానికేతన్ స్కూల్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా 300 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని చేపట్టుకుని పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని, జై జవాన్, జై కిసాన్ అనే నినాదంతో ముందుకు సాగారు. పాఠశాల విద్యార్థులు వేసిన పిరమిడ్ పలువురిని ఆకట్టుకున్నాయి.

గంగాదేవికి ఉత్తమ సేవా పురస్కారం

విశాలాంధ్ర - కాజులూరు : ప్రతీ ఏటా విధినిర్వహణలో ప్రతిభ కనపరచిన ప్రభుత్వ ఉద్యోగులకు స్వాతంత్ర్య ధినోత్స వం పురస్కరించుకుని ఇచ్చే ఉత్తమ సేవా పురస్కారానికి ప్రముఖ న్యాయవాది సత్తి గంగాదేవి ఎంపిక య్యారు. కాజులూరు మండలంలోని గొల్లపాలెం గ్రామానికి చెందిన సత్తి గంగాదేవి కాకినాడ జిల్లా మూడవ అదనపు కోర్టు ఎపిపిగా పనిచేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం కాకినాడ పెరేడ్‌గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, రాష్ట్ర మంత్రి సిదిరి అప్పలరాజుల చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

ఉత్తమ ఉద్యోగిగా శ్యామ్ సుందర్

విశాలాంధ్ర - శంఖవరం : వ్యవసాయ, ఉద్యానవన శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు పెయ్యల శ్యాంసుందర్‌కు ప్రముఖుల చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం అందజేశారు. శంఖ వరం మండలం మండపం సచివాలయంలో ఉద్యానవన సహాయకులుగా విధులు నిర్వహిస్తున్న శ్యాంసుందర్ రైతులకు విశేషమైన సేవలు అందించినందుకు 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కేంద్రమైన కాకినాడలో పశు సంవర్ధక శాఖ సిదిరి అప్పలరాజు, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్, కలెక్టర్ కృతికా శుక్ల, జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా, ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

ముప్పిడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరపల్లిలో ఆయన స్వగృహం వద్ద నియోజవర్గంలో వివిధ గ్రామాల నుండి భారీ సంఖ్యలో దేశం కార్యకర్తలు, నేతలు తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు, మాజీ జడ్పిటిసిలు కొయ్యలమూడి సుధారాణి, కొట్టారు అనంతలక్ష్మి, ఆంద్రు అనిల్, గోపాలపురం మండల దేశం అధ్యక్షుడు దొంగల సత్యనారాయణ, దేవరపల్లి మండల దేశం మాజీ అధ్యక్షులు కొయ్యలమూడి చిన్నబాబు, తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా పంచాయతీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య వేడుకలు డిపిఓ శ్రీనివాస విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకొని నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త ప్రకాష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నగదు రహిత చెల్లింపులు జరపడం ప్రభుత్వం పారదర్శక పాలనకు అద్దం పడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సహాయకులు సురేష్, మొరు రామరాజు, పిచ్చుక నాగేశ్వరరావు, డిపియం పులి సత్యనారాయణ, ఏపీ.ఎన్.జి.ఓ ఉద్యోగ సంఘ నాయకులు సునీత తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితం గానే భారతదేశానికి పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందని ఎంపీపీ గంజిమల రామారావు పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కొయ్యలగూడెంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బేబీ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పీ నాగమణి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్పిటిసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి మాట్లాడారు. మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. నీటి పారుదల శాఖ కార్యాలయం వద్ద జేఈ సిహెచ్ భాస్కరరావు ఆధ్వర్యంలో చిన్నారుల మధ్య ఘనంగా నిర్వహించారు. డిఈ రవీంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ కార్యాలయాల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. కొయ్యరగూడెంలో ఉన్న మదర్స తుల్, పూర్ ఖాన్ వద్ద ముస్లిం సోదరులంతా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు జాతీయ జెండాతో పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. బోలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. ముస్లిం విద్యార్థులు తెలుగు, ఉర్దూ,ఇంగ్లీష్,భాషలలో ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదర్సా ఫౌండర్ రొమాన్, మొహిద్దిన్, జియా ఉల్లాహ్, జాకబ్, మదర్సా ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయంలో : స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు మూల కారణం ఎందరో మహానుభావులు భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో సమరయోధుల చేసిన ప్రాణ త్యాగాలేనని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయ కుమారి పేర్కొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు యు. రాముడు అధ్యక్షతన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ముప్పిడి విజయకుమారి చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను తప్పనిసరిగా జ్ఞాపకం చేసుకోవలసిన బాధ్యత ప్రతి పౌరునికి ఉన్నదని తెలిపారు. అనంతరం విజయకుమారి జాతీయ జెండాను ఆవిష్కరించి గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గంట శ్రీనివాసరావు, వార్డు సభ్యుడు గొలిశెట్టి ప్రసాద్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మేకల అన్నవరం, సామాజిక కార్యకర్త ముప్పిడి చినబాబు, నాయకులు, చిన్నారులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కైకలూరులో : కైకలూరులోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన జాతీయ జెండా ఎగరవేయ్యు కార్యక్రమునకు ముఖ్య అతిథిగా ఎమెల్యే దూలం నాగేశ్వరరావు పాల్గొని స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసి జెండాను ఎగరవేశారు. యువత త్యాగధనులను ఆదర్శంగా తీసుకుంటూ దేశానికి సేవ చేయాలనే తపనతో మెలగాలని కోరారు. పంచాయతీ కార్యాలయంలో నాభూమి - నాదేశం కార్యక్రమం ద్వారా నేల తల్లికి నమస్కారం వీరులకు వందనం అర్పించి శిలా ఫలకం ఆవిష్కరించి పంచ్ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు.స్థానిక గాంధీ బొమ్మ సెంటర్,మార్కెట్ యార్డు,మండల పరిషత్ ఆవరణలో జెండా వందనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కురేళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఎంపీటీసీ పట్టపు బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తణుకులో:77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక తెదేపా కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ముందుగా ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం వేల్పూరు పార్టీ కార్యాలయం, తణుకు పట్టణంలో గల కె కె ఆర్ గౌతమ్ స్కూల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అని వారిని అందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని ఎంపీపీ కోర్స పోచమ్మ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆమె జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని జాతి గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సూచించారు . మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్కిల్ కార్యాలయంలో సిఐ బి.వెంకటేశ్వరరావు, పోలీస్ స్టేషన్లో ఎస్సై వి. చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సుందర్ సింగ్, జెడ్పీటీసీ మల్లం వసంతరావు, డిప్యూటీ తహసీల్దార్ సందీప్ గౌడ్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్. వెంకటరమణ, వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆకివీడులో : పార్టీలకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ స్వాతంత్ర దినోత్సవం అని కుప్పనపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ ముత్యాల అనురాధ శివయ్య అన్నారు. మంగళవారం 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో జెండా ఆవిష్కరణ చేశారు . అనంతరం కుప్పనపూడి 12 వ వార్డు నెంబర్ ముద్దే కేశవ సహకారంతో గ్రామ వలంటరీలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జన్ను గోపి, పంచాయతీ సెక్రటరీ ఆనందభూషణం, మద్దిశెట్టి త్రిమూర్తులు తో పాటు పంచాయతీ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

పెంటపాదులో: ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో ఘనంగా 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రభుత్వ బేసిక్ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సత్తి సుగుణ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. వైస్ చైర్మన్ కే లక్ష్మణరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేశారు.గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఉప సర్పంచ్ కొవ్వూరు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 1985-86 బేసిక్ స్కూల్లో చదివిన పూర్వపు విద్యార్థి కర్రీ సురేష్ రెడ్డి, ఝాన్సీ పాఠశాలలో తమకున్న అనుబంధాన్ని విద్యార్థులతో పంచుకొని 2022-23 8 తరగతి మణి కుమారి,9 తరగతి ప్రసన్న కుమారి 10 తరగతిలో టాపర్సుకు ఒక్కొక్కరికి పదివేలు చొప్పున రూ. 30వేలు నగదు ప్రైజ్ మనీ ఇచ్చారు. పాఠశాలలో ఆటల పోటీలు గెలుపొందిన వారికి నల్లమిల్లి విజయనాద్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ రాజేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమడోలులో: మండల వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాలు, వ్యాపార సముదాయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యాలయాల స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించి జెండా ఎగురవేశారు. భీమడోలు పోలీస్ స్టేషన్ వద్ద సీఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇందిరాగాంధీ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులో :స్వాతంత్ర ఫలాలు ప్రతి ఒక్కరికి అందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూజివీడు పట్టణంలో టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి 32 వార్డులలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తణుకు మాంటిసోరి స్కూలులో :77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మాంటిస్సోరి స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం కొరకు పోరాడిన అమరవీరులు, నాయకుల గురించి మాట్లాడారు. దేశభక్తిగీతములను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ సి సి, స్కౌట్ విద్యార్థులు నిర్వహించిన కవాతు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం ప్రతి పౌరుడు కర్తవ్యమని జడ్పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాని ఆవిష్కరించారు. జడ్పిహైస్కూల్‌లో విద్యాకమిటీ చైర్మన్ చుండూరి ముసలయ్య పాల్గొన్నారు. జాతీయ నాయకుల చిత్ర పటాలకు, విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు.

బీజేపీ ఆధ్వర్యంలో : ఎందరో త్యాగమూర్తుల పోరాటాలు ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నా మని, వారి త్యాగాలను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు కోడి నరసింహం అన్నారు. 77 వ సాతంత్య దినోత్సవం సందర్భముగా బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో వీరవాసరం తూర్పు చెరువు సెంటర్ లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.

ఉంగుటూరులో : ఉంగుటూరు మండలంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పత్స మట్ల జెండా ఎగరవేశారు. ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు బాబు, మండల సచివాలయం కన్వీనర్ డాక్టర్ పెనుగొండ బాలకృష్ణ, మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బండారు నాగరాజు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాల వద్ద, గ్రామ సెంటర్లో గ్రామపంచాయతీ సర్పంచ్ బండారు సింధు మధుబాబు జండా ఎగరవేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సర్వేశ్వరరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఉప సర్పంచ్ జగదీష్, కార్యదర్శి కె.వి గిరిధర్, ఎంపీటీసీ సందక రాంబాబు పాల్గొన్నారు. నారాయణపురంలో సర్పంచ్ అలకనంద శ్రీనివాస్ జెండా ఎగరవేశారు, గోపీనాథ్ పట్నంలో మండల సర్పంచుల సాంబార్ అధ్యక్షులు విష్ణుమూర్తి జెండా ఎగరేశారు. అక్కుపల్లి గోకవరం లో గ్రామ సర్పంచ్ మిద్దే వెంకటేశ్వరరావు జెండా ఎగరవేశారు. మానవతా ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ వద్ద మానవతా సభ్యుల జండా ఎగరవేశారు, బిజెపి ఆధ్వర్యంలో శరణాల మాలతి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.

టి నరసాపురంలో : మండలంలో వాడవాడలా 77వ స్వాతంత్ర్య దినోత్సవవేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీపీ డి.లక్ష్మి, సొసైటీల్లో ఛైర్ పర్సన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ ఉప్పులూరి ప్రసాద్ బాబు ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,మండల ప్రాథమికోన్నత పాఠశాలలు,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ లు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారిణి కల్పనా రాణి, పోలీసు స్టేషన్ లో కె సతీష్ కుమార్ లు త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం అన్నారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో తహశీల్దార్ జె వి సుబ్బారావు,ఎంపిడిఓ మంగాకుమారి తదితరులు పాల్గొన్నారు.

పోడూరులో : పోడూరు మండలంలో అన్ని గ్రామాలలో పాఠశాలలవద్ద ప్రభుత్వ కార్యాలయాలవద్ద 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణ రాజు సొసైటీ అధ్యక్షులు రుద్రరాజు శివాజీ రాజు చేకూరి సూరిబాబు పోడూరి సాయిబాబా పోతుమూడి రామచంద్రరావు ఎంపీటీసీలు,అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రెవెన్యూ సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు. వేడంగి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో స్థానిక దాతలు విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన విగ్రహాలను సర్పంచ్ చెల్లబోయిన పద్మ పార్వతి శారద ప్రారంభించారు.మాజీ సర్పంచ్ యర్రంశెట్టి పద్మారావు ఉప సర్పంచ్ వీరగొమ్ముల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.శివాలయం సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో 30 మంది పేదలకు దుప్పట్లను గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొలిశెట్టి రామలింగేశ్వర స్వామి అందజేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొలిశెట్టి భాను ప్రకాష్ జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు స్థానిక గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

లింగపాలెంలో : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను లింగపాలెం మండలంలో ఘనంగా జరిపారు. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్, బిజెపి నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీపీ ముసునూరు వెంకటలక్ష్మి పతాకావిష్కరణ చేశారు. సచివాలయాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పతాకాలను ఎగురవేశారు. ఆయా పార్టీల నాయకులు గాంధీ విగ్రహాలు, పార్టీ నాయకులు విగ్రహాల సమీపంలో పతాకాలను ఆవిష్కరించారు. ధర్మాజీగూడెంలోని హోలీట్రినిటి పాఠశాల విద్యార్థులు ప్రధాన రహదారిపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలను వాహనాలను ఆపి ప్రయాణికులు తిలకించారు. ధర్మాజీగూడెంలోని అరుంధతిపేటలో లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్‌కు ఈ సందర్భంగా మహిళలు, వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు కలిసి సత్కరించారు. ప్రతీ చోట జరిగిన వేడుకల్లో సమరయోధులు భరతమాత వేషధారణలతో వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, ఎంపిడిఓ ఆశీర్వాదం, పంచాయతీ విస్తరణాధికారి జె.ఎం.రత్నకుమార్, మండల విద్యాశాఖాధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో సమరయోధుల చిత్రపటాలకు నివాళులర్పించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల పతాకాలు

విశాలాంధ్ర - రాజానగరం : భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన వర్సిటీ ఉపకులతి ఆచార్య కె.పద్మరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి గార్డ్ ఆఫ్ హానర్ ను స్వీకరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 1857లో మొదలైన సిపాయిల తిరుగుబాటు దగ్గరనుంచి స్వదేశీ ఉద్యమం, హోం రూల్ మూమెంట్, ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం,క్విట్ ఇండియా మూమెంట్ ఇలా 90 ఏళ్ల పాటు ఏడు ఉద్యమాల ఫలితమే 1947 స్వాతంత్ర్యం అని తెలిపారు.

గాయత్రి విద్యాసంస్థల్లో :భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని మండలంలోని కానవరం గ్రామంలోని గాయత్రి విద్యాసంస్థల్లో విద్యాసంస్థలు కార్యదర్శి వి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి జాతీయ జెండాను ఎగుర వేశారు.దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ బావితరాల భవిష్యత్తు కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ప్రతిఒక్కరు స్మరించుకోవాలి కోరారు. అనంతరం 77 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రతీకగా విద్యార్థులు,కళాశాల వాహనాలతో 77 ఆకారంతో కూడిన భంగిమ ప్రదర్శన అందర్నీ ఆకర్షించాయి.

ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో :మండలంలోని దివాన్ చెరువు సమీపంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నందు డిపిఎస్ చైర్మన్ ఉదయ భాస్కర్, వైస్ చైర్మన్ చలుమూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిథులుగా అడిషనల్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, డిస్ట్రిక్ట్ స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ సోమశేఖర్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. అప్పారావు హాజరై మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేశారు.

గైట్ కళాశాలలో :77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని గైట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. ఎస్.బాబు , గైట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పీ.జీ.రామానుజం, గైడ్ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వల్లి మాధవి జాతీయ జెండాలను ఎగరవేశారు.

శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో :భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా మండలంలోని దివాన్ చెరువు గ్రామంలోనీ శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో మంగళవారం జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత సుంకర వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఎగురవేశారు.

శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో :మండలం లోని దివాన్ చెరువు గ్రామంలోనీ శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ విద్యాసంస్థలు నందు భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కర్రీ రామా రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.దీనిలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.అదేవిధంగా మండలంలోని పలు ప్రభుత్వప్రైవేట్ పాఠాశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగరవేశారు.

పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - రాజానగరం : ధ్యానంతో పలురకాల శారీరక రుగ్మతలు,మానసిక ఒత్తిళ్లు అధికమించవచ్చని స్వర్ణ మాల పత్రి అన్నారు. మండలకేంద్రమైన రాజానగరంలో సీనియర్ మాస్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ షిరిడి సాయి ధ్యాన మందిరం పిరమిడ్ కేంద్రాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రధాన విధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.దీనిలో భాగంగా స్థానిక ఏడిబి రోడ్డు పై మానవహారం ఏర్పాటు చేసి శాఖాహారం పై, ధ్యానంతో కలిగే ప్రయోజనాలను వివరించారు.

వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు

విశాలాంధ్ర-కొత్తపేట : ఎందరో త్యాగధనులు పోరాడి భారతావనికి స్వాతంత్ర్యాన్ని సాధించారని, భారత దేశం వివిధ మతాలు, కులాలు కలయిక అని, ఎన్ని కులాలు ఎన్ని మతాలు ఉన్నప్పటికీ అందరూ సోదరభావంతో మెలిగే వాతావరణం భారతదేశంలోనే చూడవచ్చని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. కొత్తపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, కొత్తపేట సాంఘిక సంక్షేమ బాలుం, బాలికల వసతి గృహాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కొత్తపేట నియోజకవర్గంలో పలుస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, జాతీయ పతాకాల్ని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే మన స్వేచ్ఛాయుత జీవనం అన్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని కోరారు. బిజెపి రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరు సత్యానందం పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని స్కూల్స్, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాలని ఆవిష్కరించారు.

ఆదిత్యలో : కాకినాడ జగన్నాధపురం ఆదిత్య పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ పాఠశాల పూర్వవిద్యార్థి, మెడికవర్ హాస్పిటల్, డాక్టర్ వంశీకృష్ణ, ఎండోక్రినాలజిస్ట్ ముఖ్యఅతిథిగా, డా శశిరేఖ పెడొడొంటిక్స్, విశిష్ట అతిథిగా, ఆదిత్య కళాశాలల డైరెక్టర్ ఎన్. శృతిరెడ్డి ఈ కార్య క్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా భరతమాత చిత్ర పటాన్ని పూలమాలలతో అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపల్ బి. సుప్రజారాణి, వైస్ ప్రిన్సిపల్ ఆర్.శ్రీవిద్య ముఖ్య అతిథులతో కలసి జెండా వందనం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా (ఐటిసి) సంస్థవారు నిర్వహించిన కార్యక్రమంలోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన స్వాతంత్ర్య సమర యోధుల రోల్ ప్లే, నృత్యప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలచాయి.

పి గన్నవరంలో : పి గన్నవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఎంపీపీ అంబటి భూలక్ష్మి మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, వైస్ ఎంపీపీ నేలపూడి దామోదర్, సర్పంచ్ బొండాడ నాగమణి, ఎంపీటీసీలు ఆదిమూలం సూరయ్య కాపు, పప్పుల సాయిబాబు, అవనిగడ్డ సత్తిబాబు, షేక్ దొరబాబు, మాజీ ఎంపీటీసీ శేరు శ్రీనుబాబు, స్థానిక గ్రేస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పివిఆర్ నాయుడు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మామిడికుదురులో : స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేసిన మహనీయుల త్యాగాలను మరువలేమని దీప్తి విద్యాసంస్థలు కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మామిడి కుదురు దీప్తి విద్యాసంస్థల ప్రాంగణంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం ఎందరో మహానుభావుల త్యాగచిహ్నం అన్నారు.

మండపేటలో : దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలు మనకు ఆదర్శమని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా ఆయన మంగళవారం ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన జెండా వందన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. తొలుత టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండా వందనం చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. త్యాగధనుల సేవలు సదా స్మరణీయమన్నారు. డి.లారీ ఓనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లారీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో: రౌతులపూడి మండల వ్యాప్తంగా ప్రతి పాఠశాలలోనూ ప్రభుత్వ కార్యాలయాలలోనూ, సచివాలయాలలోనూ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి చోటా జెండాను ఎగరవేసి పండగలా నిర్వహించారు. మండల కేంద్రమైన రౌతులపూడిలో మండల పరిషత్తు కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఎం. గోవిందు ఆధ్వర్యంలోనూ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దారు పివివి సత్యనారాయణ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు గంటి మల్ల రాజ్యలక్ష్మి జెండాను ఎగరవేశారు. తహసీల్దారు కార్యాలయంలో డిటిపివి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా జెడ్‌పిటిసి సభ్యులు గొల్లు లక్ష్మణమూర్తి మాట్లాడుతూ భారతదేశ అని బానిసత్వ పాలన నుండి విడిపించడానికి పరాయి పాలనను అంతమొందించడానికి ఆనాడు స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. మండల విద్యాశాఖ అధికారి2 గాడి కొండబాబు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, వెలుగు సిబ్బంది వివిధ పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనపర్తిలో :మండలంలో వాడవాడల జాతీయ జెండా రెపరెపలాడింది. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుక పురస్కరించుకొని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాల ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మండలంలో పలుచోట్ల ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగా స్వాతంత్ర్యం వచ్చిందని, అటువంటి త్యాగధనులను భవిష్యత్తు తరాలు స్మరించుకోవాలని అన్నారు.

కపిలేశ్వరపురంలో : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం పరిధిలో వాడ వాడలా మువ్వెనల జండా రెప రెప లాడింది. మండల కేంద్రం కపిలేశ్వరపురం తహశీల్దార్ కార్యాలయంవద్ద తహశీల్దార్ కొమరం సూర్య రావు, ఎంపీపీ కార్యాలయంవద్ద ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, అంగర పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ చంటిలు, ఐసిడిఎస్ ఆఫీస్ వద్ద పిడి గజలక్ష్మి 77వ ఐకేపి కార్యాలయం వద్ద ఏపిఎమ్ దుర్గా ప్రసాద్‌లు, పాస్టర్ క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రూబేను ఉప అధ్యక్షులు ఎం దేవిద్రాజు, సెక్రెటరీ కే కిరణ్ పాల్, ట్రెజరర్ ఇమ్మానుయేలు, చీఫ్ పెట్రాన్ నాని బాబు, పారిశుధ్య కార్మికులకు సాలువలతో సత్కరించి వస్త్రాలు పంపిణీ చేశారు. కేదార్లంక గ్రామంలో సర్పంచ్ వీది వెంకట రెడ్డి బాబు, కపిలేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్ పర్సన్ మద్దింశెట్టి దొరబాబు, మాచర సొసైటీ చైర్ పర్సన్ కరెళ్లచంటి బాబులు త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రైవేట్ సంస్థలలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వీట్లు పంచారు.

జగ్గంపేటలో: మండలంలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జగ్గంపేట మండల పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలోనూ, మార్కెట్ కమిటీ కార్యాలయంలోనూ జాతీయ పతాకాలను ఎమ్మెల్యే ఎగురవేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ నియోజవర్గ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలుచోట్ల జాతీయ జెండాలను నాయకులు ఎగురవేశారు. జగ్గంపేట మండలం రామవరంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ జనరల్ సెక్రెటరీ ఓమ్మి రఘురామ్ జగ్గంపేట పట్టణంలో పాఠశాలల్లోనూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోను, పలుచోట్ల జాతీయ జెండాలను ఎగురవేశారు. జగ్గంపేట ఉపసర్పంచ్ బండారు రాజా పంచాయతీ కార్యాలయంలోను, హైస్కూల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అన్ని పాఠశాలల్లోనూ, పంచాయితీ కార్యాలయాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాలనుల్లోనూ, ప్రైవేట్ విద్యా సంస్థల్లోనూ ఆయా ఉద్యోగులు, సిబ్బంది జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

పిఠాపురంలో : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పిఠాపురం కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 12వ అదనపు జిల్లా జడ్జి ఎ. వాసంతి కోర్టు ఆవరణలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వాతంత్ర్యం కోసం పోరాడిన ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎం. సుధారాణి, జిల్లా కోర్టుల ఏపీపీ ఈకేవై రెడ్డి, ఏపిపి బి. కిరణ్, ఏజీపీ శాఖ నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మెరుగు రాజారావు, సెక్రటరీ ఎం భాస్కర్ రావు, ఎస్ఎం ఆలీ, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరపలో : కరప మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలైన మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జెండా ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెంకి శ్రీలక్ష్మి సత్తిబాబు జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కె.అప్పారావు, జడ్పిటీసి వై. సుబ్బారావు, నెట్ కేఫ్ డైరెక్టర్ సాదే విజయలక్ష్మి రాఘవులు, యుపిఆర్‌డిఎస్ శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ భీమ శంకర్, ఎంపీటీసీ మద్దూరి గంగాభవాని భాస్కర్ ఈ వేడుకలలో పాల్గొన్నారు. విద్య వనరుల కేంద్రంలో ఎంఈఓ బుల్లి కృష్ణవేణి జెండా ఆవిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎన్.రామకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సాగే ఆశాజ్యోతి కుమార్, కార్యదర్శి నాగేంద్ర కుమార్, జిల్లా పరిషత్ హైస్కూల్ నందు హెచ్ఎం లీలా మనోహర్, తదితరులు జెండా ఆవిష్కరించారు. మండల, గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచులు జెండా ఆవిష్కరించి తమ ప్రగాఢ దేశభక్తిని తెలిపారు.

రావులపాలెంలో : ఎందరో త్యాగధనులు పోరాడి భారతావనికి స్వాతంత్ర్యాన్ని సాధించారని, భారత దేశం వివిధ మతాలు, కులాలు కలయిక అని, ఎన్ని కులాలు ఎన్ని మతాలు ఉన్నప్పటికీ అందరూ సోదరభావంతో మెలిగే వాతావరణం భారతదేశంలోనే చూడవచ్చని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రావులపాలెం మండలం గోపాలపురం సచివాలయం-1, రావులపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద, రావులపాలెం బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఎదురుగా గల మసీదు నందు, జిల్లా ప్రజాపరిషత్ బాలికల మరియు బాలుర ఉన్నత పాఠశాలల నందు, జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని భారత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గోపాలపురంలో : దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో త్యాగధనుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు కోరారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వాడ వాడలా పలు ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. గోపాలపురంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బి.రవీంద్రనాథ్,ఎంపీడీవో కార్యాలయవంలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావు జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిధిలోని సచివాలయాలలో పనిచేస్తున్న పలు శాఖలలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే తలారి, రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ళ భాస్కరరావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ చేతుల మీదుగా అందించి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.జనసేన పార్టీ కన్వీనర్ దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు.రక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. భారతి వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి మండల అధ్యక్షులు గెల శ్రీనుబాబు భోజనాలు ఏర్పాటు చేశారు. మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 1993- 94 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 45 వేల రూపాయల ఆర్థిక సహకారంతో కంప్యూటర్,15వేల రూపాయలతో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ శ్రీదేవి, సిడిపిఓ వై బి టి.సుందరి, వైకాపా నాయకులు వెలగా శ్రీరామ్మూర్తి ఎస్కే ఖాదర్ వలీ సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్ రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిడదవోలులో : ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యమని, వారి త్యాగాలను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే జి.శ్రీనివాసనాయుడు అన్నారు.77వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు మండలంలోని గ్రామ వాడవాడల ఘనంగా నిర్వహించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసనాయుడు ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన అనంతరం జాతీయ జెండాని ఆవిష్కరించి జెండావందనం గావించారు. ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం అధ్వర్యంలో స్థానిక పెన్షనర్స్ కార్యాలయం వద్ద ప్రభుత్వ పెన్షనర్స్ నిడదవోలు శాఖ అధ్యక్షులు బలగం అప్పారావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

కిర్లంపూడిలో : కిర్లంపూడి మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. మండల కేంద్రమైన కిర్లంపూడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ తోట రవి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి జాతీయ జెండా ఎగురవేసి జాతీయ జెండాకు వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బడే రాజేశ్వరరావు, కిర్లంపూడి ఎస్సై బి ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ కెవి మాధవరావు, డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంఈఓలు టి జోషఫ్, మక్కా చిన్నారావు, జడ్పిటిసి, తోట గాంధీ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో : ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కమిడీప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ చేతుల మీదగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పొన్నాడ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగ ఫలితంగా మనం ఈరోజు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూ అన్ని రంగాలలో ప్రపంచంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నా మన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో వివిధ స్కూల్లో చదువుతున్న పిల్లలందరికీ వ్యాసరచన, వ్యక్తిత్వ చిత్రలేఖనం, ఏక పాత్రభినయం పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలు, మెమొంటోలు పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేశారు.

ఆలమూరులో : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో, పాఠశాలలలో, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో ఆయా గ్రామ సర్పంచులు, ఆయా కార్యాలయాల అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి జాతీయ పతాకాలు ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆయా కార్యాలయాల సిబ్బంది, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనగా పార్టీలకు అతీతంగా ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల గురించి తెలియజేసి ఆ మహనీయుల త్యాగాలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకునిముందుకు సాగాలని వ్యాఖ్యానించారు. పలు పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యాచరచన, వకృత పోటీలను నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు.

రాజోలులో : మండలంలోని వివిధ గ్రామాలలోను, ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ వద్ద ఎంపీడీఓ బాలాజీ ఆధ్వర్యంలో, తహశీదారు కార్యాలయం వద్ద తహశీల్దార్ బి. ముక్తేశ్వరరావు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. పొదలాడ శాంతినికేతన్ పాఠశాలలో టీడీపీ నాయకులు బత్తుల రాము జాతీయ జెండాను ఆవిష్కరించారు. మలికిపురం మండలం విశేశ్వరాయపురంలోని వివేకానంద పాఠశాల లో ప్రిన్సిపాల్ పివివి వరప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల స్వతంత్ర సమరయోధుడు వేశదారణలో ఆకట్టుకున్నారు. రాజోలులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాటన్ పార్క్ వద్ద నియోజకవర్గ కోఆర్డినేటర్ మూషిణి రామకృష్ణ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు.

పరకాల ట్రస్ట్ సైకిళ్ల బహూకరణ

విశాలాంధ్ర - పోడూరు : మండలంలోని కవిటంలో పరకాల ట్రస్ట్ భవనం వద్ద పరకాల ట్రస్ట్ నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల లో ఐదుగురు విద్యార్థులకు తరుణీ మహిళా సంస్థ అందచేసిన సైకిళ్లను ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్య మోహన్ అందజేశారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను మాజీ సర్పంచి కర్రి వెంకట్ రెడ్డి అందజేశారు. తొలుత డాక్టర్ కోడూరి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా స్టేట్ బ్యాంకు మేనేజర్ సతీష్, పరకాల అప్పారావు, పరకాల ఫణి బాబు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలలో పరకాల రామారావు ఉచిత హెూమియో ఆసుపత్రి లో వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ పావని డాక్టర్ జనార్దన్ రావు లను సత్కరించారు.